# ప్రణవ పద్మాకరం

ఏప్రిల్ 26



గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః |
గురుః సాక్షాత్ పరంబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః ||

# శ్రీ ప్రణవపీఠం

सत्यं वद - धर्मं चर

ఏలూరు



## ఏప్రిల్, 2026

# విషయ సూచిక

ఏప్రిల్ , 2026

సంపుటి-5
సంచిక-4


01 సంపాదకీయం
బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్

02 శ్రీ గణేశ పురాణం
శ్రీమతి పాలగుమ్మి శ్రీవిద్య

03 శ్రీ వేంకటేశ్వర రహస్యం
శ్రీమతి నిడుముక్కల శ్రీకరి

04 శ్రీ మత్స్యమహాపురాణం
మద్దూరి వేంకట సుబ్రహ్మణ్య సత్యనారాయణ

05 ఐశ్వర్యయోగం
బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్

06 ఋషిచరిత్ర
శ్రీ ప్రణవపీఠం శిష్యబృందం

07 కాశీ కథలు
శ్రీ ప్రణవపీఠం శిష్యబృందం

08 స్తోత్రమాలిక
బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్




శ్రీ మహాగణాధిపతయే నమః | శ్రీ గురుభ్యోనమః | శ్రీ మాత్రేనమః

పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారి ప్రవచనముల కొఱకు, శ్రీ ప్రణవపీఠం సమాచారము కొఱకు క్రింద ఇవ్వబడిన వెబ్సైటు ను సందర్శించగలరు.


https://srivaddipartipadmakar.org

© All copyrights are reserved with Sri Pranava Peetam, Eluru.

# శ్రీ గురుభ్యోనమః

# సంపాదకీయం

## వసంత వైభవం - ఆధ్యాత్మిక చైతన్యం




ప్రకృతి తన పాత రూపానికి స్వస్తి పలికి, నవ పల్లవాలతో ధరణికి పచ్చని రంగవల్లులు అద్దే సుందర కాలం ఈ వసంతం. కాలచక్రం చైత్ర, వైశాఖ మాసములు సృష్ఠి,స్థితులకు ఆధ్యాత్మిక కేంద్రాలు. వైశాఖ మాసం శ్రీ మహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైనది. అందుకే దీనిని మాధవ మాసం అని పేరు. ఈ మాసంలో చేసే దానధర్మాలు అక్షయమైన ఫలితాన్నిస్తాయని పురాణవచనం. దుష్టశిక్షణ కోసం భగవంతుడు మత్స్యావతారం, పరశురామావతరం, బలరామావతారాలను ఈ మాసంలోనే ధరించాడు.*భగవద్గీతలో శ్రీ కృష్ణ పరమాత్ముడు "పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్..."* అన్నాడు, ధర్మాన్ని రక్షించి,అధర్మాన్ని నాశనం చేయడం తన కర్తవ్యంగా పరమాత్మ నిర్వహించారు. కనుక ధర్మమార్గంలో నడుచుకోవడం మన కర్తవ్యం. ఏప్రిల్ నెల మధ్యలో వచ్చే తమిళ నూతన సంవత్సరాది మన దక్షిణ భారత ఆర్ష సంప్రదాయానికి చిహ్నం .వైశాఖ శుక్ల తృతీయనే అక్షయ తృతీయ అంటారు. అనగా స్వల్పంగా పుణ్యము చేసినా తరగని పుణ్యఫలాన్ని ఇచ్చేది అనేది అంటే తరిగిపోని పుణ్యఫలాన్ని ఇచ్చేది అని అంతరార్థం." *దానం శీలం చ సత్యం చ సర్వభూతానుకంపనమ్...*" అన్న సూక్తికి అనుగుణంగాఈ పవిత్ర దినాన... వేసవి తాపంతో అలమటించే జీవులకు చల్లని నీరు అందించడం(చలివేంద్రములు ఏర్పాటు చేయడం), మజ్జిగ, గొడుగులు, పాదరక్షలు దానం చేయాలి. తద్వారా దాతలు సంపూర్ణ భగవదనుగ్రహం పొందుతారు.ఈ మాసంలో మహాత్ములు ముగ్గురు ఆవిర్భవించి లోకాన్ని రక్షించారు. అందులో ఒకరు(1) - జగద్గురువులు ఆదిశంకరాచార్యులు. ఆదిశంకరులు జీవించినది 32 ఏళ్ళ మాత్రమే. ఈ స్వల్పకాలంలోనే భారతదేశపు నాలుగు దిక్కుల్లో పీఠాలను స్థాపించి, సనాతన ధర్మాన్ని ఉద్ధరించిన జగద్గురువు శంకరులు. ఈనాడు అద్వైతమే సర్వజీవులను ఐక్యం చేస్తుంది.2.వీరశైవ స్థాపకుడు — బసవేశ్వరుడు : నేటికి వేయి సంవత్సరాల క్రితం కుల, లింగ భేదాలను తొలగించి సర్వజీవులను శివ భక్తులను చేసి ఉద్ధరించిన మహాత్ముడు. శ్రమ జీవనానికి ఆధ్యాత్మిక గౌరవాన్ని కల్పించాడు. ప్రతి వ్యక్తి తన వృత్తిని నిష్కామ బుద్ధితో నిర్వహించడమే నిజమైన మోక్షమని ఆయన ప్రబోధించాడు.3. అక్కమహాదేవి: ఈ మహాత్మురాలు స్త్రీ రూపంలో పుట్టిన శివుడు. అన్ని బంధాలను విడచి శివుడినే తన సర్వస్వంగా భావించిన జ్ఞాన స్వరూపిణి. స్త్రీ పార్వతి స్వరూపిణి అని, స్త్రీలు ఆధ్యాత్మిక సాధనకు ప్రథమార్హురాండ్రని చాటిన పరమ భక్త శిఖామణి. మన పండుగలు కేవలం వేడుకలు కావు; అవి ఆంతరంగిక శుద్ధికి మార్గాలు. ఆలయాల్లో అర్చనలతో పాటు, మనుషులకు సహకరించడం పండుగల పరమార్థం. వసంతఋతువు అందరకు సకల శుభాలను అందించాలని అనేక మంగళాశాసనాలు చేస్తున్నాను

వద్దిపర్తి పద్మాకర్

# శ్రీ గణేశ పురాణం

తులసి గణేశపూజకు పనికిరాదు. తులసితో గణేశుని పూజిస్తే పూజ మొత్తం వ్యర్థమౌతుంది. అందుకే తులసి లేకుండా పూజించాడు. శంకరాజ్ఞతో సోదరుడైన గణేశుని భక్తితో పూజించి, గురుపత్నికి, గురువునకు నమస్కరించి పరశురాముడు తన త్రోవన తాను వెళ్ళిపోయాడు. గణేశపూజ గురించి తెలుసుకొనేవారికి ఇక్కడ ఒక సందేహం కలుగుతుంది. తులసితో గణేశుని పూజిస్తుంటాడు కదా! రాముడు ఎందుకు తులసిని సమర్పించలేదు. తులసి ఎందు వల్ల గణేశపూజకు పనికిరాదు? ఈ అనుమానం ఒకప్పుడు నారద మహర్షికి వచ్చింది. ఆయన సాక్షాత్తుగా నారాయణునే ఈ అనుమాన నివృత్తి కోసం ఇలా ప్రశ్నించాడు.

శ్లో॥ పూజాం భగవత్ శ్చక్రే రామో గణపతేర్యదా
నైవేద్యైః వివిధైః పుష్పైః తులసీం చ వినా కథమ్

శ్లో॥ తులసీ సర్వపుష్పాణాం మాన్యా ధన్యా మనోహరా
కథం పూజాం సారభూతాం న గృహ్ణాతి గణేశ్వరః ॥

(బ్రహ్మవైవర్తపురాణం.తృ.ఖం.గణేశఖండం.అ.46.శ్లో.4,5)

రాముడు గణపతిని పూజించాడు. వివిధ పుష్పనైవేద్యాలు సమర్పించాడు. కానీ తులసిని ఎందుకు సమర్పించలేదు. తులసి ఉత్తమురాలు. ధన్యురాలు. మనోహరురాలు. సారభూతపుష్పం. అనగా పూజాద్రవ్యాలలో చాలా గొప్పది. అటువంటి తులసిని గణేశ్వరుడు ఎందుకు స్వీకరించడం లేదు.నారదుడు ఇలా అడగగానే నారాయణుడు ఆయనతో ఇలా అన్నాడు — నారదా! ఇప్పుడు నీకు బ్రహ్మకల్పంలో జరిగిన ఒక కథ చెపుతాను. విను.

శ్లో॥ శృణు నారద! వక్ష్యేఽహం ఇతిహాసం పురాతనం
బ్రహ్మ కల్పస్య వృత్తాంత నిగూఢం చ మనోహరమ్ ॥

(బ్రహ్మవైవర్తపురాణం.తృ.ఖం.గణేశఖండం.అ.46.శ్లో.6)బ్రహ్మకల్పంలో జరిగిన ఒక ఇతిహాసం వినిపిస్తాను. విను. ఈ కథ ప్రాచీనమైనది. రహస్యమైనది. మనోహరమైనది. తులసీదేవి విష్ణుభక్తురాలు. ఒకసారి ఆమె నవయౌవనకాలంలో నారాయణుని స్మరిస్తూ పుణ్యక్షేత్రాలను దర్శించుకోవడానికి ప్రయాణమయ్యింది. ఎంత గొప్పవారైనా అప్పుడప్పుడు తీర్థయాత్రలు చేస్తేనే తరిస్తారని శాస్త్రవాక్యాలు. శాస్త్రాలను లోకంలో చాటడానికి, మహామహిమగల తులసి, తన మహిమలను విడచి కాలినడకన యాత్రలకు బయలుదేరింది.

.. ఇంకా ఉంది



# శ్రీ వేంకటేశ్వర రహస్యము

అయోధ్యకు దగ్గఱలో ఒక పల్లెటూరు ఉంది. ఆ గ్రామంలో సర్వాబద్ధుడనబడే ఒక బ్రాహ్మణుడున్నాడు. వాడు నాస్తికుడు. దుష్టబుద్ధి. అన్నీ నీచ కృత్యాలే చేస్తుంటాడు. దురాచారాలతో బాటుగా దారిద్ర్యం కూడా వాడిని పట్టి పీడిస్తోంది. డబ్బు కోసం అన్ని రకాల గడ్డినీ కఱచే మనిషి. ఎక్కడ యజ్ఞాలు జరుగుతున్నా, బ్రాహ్మణోత్తముల సమావేశాలు జరుగుతున్నా అక్కడకు వెళ్ళి దక్షిణల కోసం గందరగోళం చేస్తుంటాడు. ఇచ్చిన దానికి సంతృప్తి పొందక, అందరి కంటె ఎక్కువ కావాలని కోరుతుంటాడు. పండితులు వాని ప్రవర్తనకు విసిగిపోయి కూడా, ఏమీ అనక చాలాకాలం ఓపిక పట్టారు. ఒకసారి ఒక యజ్ఞ వాటికలో ఆ మూర్ఖుడు చేరి గొడవ చేస్తుండడంతో అక్కడకు వచ్చిన వారిలో ఒకడు తీవ్ర స్వరంతో వాడితో ఇలా అన్నాడు—

శ్లో॥ సర్వాబద్ధ! కిమర్థం త్వమిహాగత్య ద్విజాతిషు
వసిష్ఠవత్ తిష్ఠసి త్వం స్నానాచార వివర్జితః ॥ (బ్రహ్మోత్తరఖండం.అ.50.శ్లో.21)

సర్వాబద్ధ! ఈ బ్రాహ్మణుల మధ్యలోనికి ఎందుకు వచ్చావు? స్నానం, ఆచారం ఏమీ లేని నీవు వసిష్ఠుని లాగా సభలో కూర్చున్నావా? ఇక్కడ మహాత్ములయిన విప్రులు కూర్చుని ఉన్నారు. అక్షరజ్ఞానం లేని పాపివి ఇక్కడ చేరి వసిష్ఠుని లాగా సిద్ధమయ్యావు. అవతలకు పో. నీలాంటి వాళ్ళను మేము భరించలేము. ఈ మధ్యలో ప్రతి వ్యక్తి తనను తాను వసిష్ఠుడు అనుకొంటున్నాడు. ఇలా మందలించడంతో సర్వాబద్ధుడు విలవిల లాడిపోయాడు. తనపై విప్రసమాజంలో ఇంతటి వ్యతిరేకత ఉందని గ్రహించాడు. దుఃఖించాడు. వసిష్ఠుని ప్రసక్తి తెచ్చి తనను దెప్పడంతో మనస్సులో వసిష్ఠుని ధ్యానించాడు. తన లోపాలకు పశ్చాత్తాపం పొందాడు

.....ఇంకా ఉంది



# శ్రీ మత్స్యమహాపురాణం

మత్స్యరూపధారియైన శ్రీ మహావిష్ణువు మనువుతో ఇంకా ఇలా అన్నాడు - మనువా! నీకు చెప్పిన మానస పుత్రులే కాక మరి కొంతమందిని కూడా బ్రహ్మ సృష్టించాడు. బ్రహ్మకుడి బొటనవేలి నుండి దక్షుడు, నాభి నుండి ధర్మము, హృదయము నుండి మన్మధుడు, కనుబొమల నడుమ నుండి క్రోధము, క్రింది పెదవి నుండి లోభము, బుద్ధి నుండి మోహము, అహంకారము నుండి మనస్సు , చెవి నుండి ప్రమోదము, కనుల నుండి మృత్యువు మరియు అంగజ అనెడి కన్య సృష్టింపబడ్డారు. వీరిలో దక్షుడు తప్ప మిగిలిన వారందరూ ఆత్మహీనులే. (దేహం లేని వారని అర్థం).ఆ మాటలు విన్న మనువు పరమాత్మా! బుద్ధి కుమారుడు మోహము, అహంకారపుత్రుడు మనస్సు అన్నారు కదా! అసలు బుద్ధి అనగానేమి? మనస్సు అనగా ఎటువంటిది? దయతో వివరించండి అని అడిగాడు. వెంటనే శ్రీమహావిష్ణువు ఇట్లు సమాధానం ఇచ్చాడు. మనువా! సత్త్వము, రజస్సు, తమస్సు అనే మూడు గుణాల సమత్వ స్థితికి "ప్రకృతి ప్రధానము", "అవ్యక్త" మంటారు. ప్రకృతి ఈ మూడింటితోనే సృష్టి జరుపుతుంది. పదార్థాలను పరిణమింపజేస్తుంది. చివరకు లయాన్ని కూడా చేస్తుంది. సత్త్వ రజస్తమగుణాల ఒకే మూర్తియగు ప్రకృతి నుండి బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులను ముగ్గురు దేవతలు పుట్టారు. వికారము చెందని ప్రధానం నుండి (అవ్యక్తం) మహత్తత్త్వము పుడుతుంది. దాని కారణంగానే దృష్టికి కన్పించే పెద్ద పరిణామం కల లోకాలకు "మహాన్" అని ప్రసిద్ధి ఏర్పడింది. ఆ మహత్తు నుండే గర్వాన్ని పెంపొందించే అహంకారం - దాన్నుండి బుద్ధి - వశములగు త్వకీ, చటః, శ్రోత్రం, జిహ్వా, ఆఘ్రాణములనే ఐదు జ్ఞానేంద్రియాలు కర్మవశములగు వాక్, పాణి, పాద, పాయువు ఉపస్థములనే ఐదు కర్మేంద్రియాలు జనించాయి. ఆ జ్ఞానేంద్రియాలకు వరుసగా స్పర్శము, రూపం, శబ్దం, రసం, గంధం అనే విషయాలు గోచరిస్తాయి. అలాగే కర్మేంద్రియాలకు వరుసగా వచనం, ఆదానం, గతి, ఉత్సర్గం, ఆనందం అనే విషయాలు జనిస్తాయి. మనువా! ఈ విధంగా జ్ఞానేంద్రియ, కర్మేంద్రియాలతో జ్ఞాన, కర్మ లక్షణములు గల మనస్సు పదకొండవది. పండితులు మాత్రమే తెలుసుకొనుదగిన ఇంద్రియావయవాలు పంచభూతసూక్ష్మాంశములను (పంచతన్మాత్రలను) ఆశ్రయించి ఉండి "శరీరం" అనబడుతుంది. ప్రకృతి ఆ పరమేశ్వరుని సృష్టి సంకల్పంతో ప్రేరేపింపబడినదగుచు పరమేశ్వరుని మనస్సు ప్రకృతిని పరిణమింపజేస్తుంది. శబ్దతన్మాత్ర నుండి శబ్దగుణముకల "ఆకారం" — అది పరిణమించగా శబ్దస్పర్శ గుణములు గల "వాయువు"ను - అది పరిణమించగా శబ్దస్పర్శరూపగుణములు కల "అగ్నియు" — అది పరిణమించగా శబ్ద స్పర్శ రూప రసములుగల "జలమును" — అది పరిణమించగా శబ్దస్పర్శరసరూపగంధములు — గుణములుగాగల "పృథివియు" ఉత్పత్తి పొందెను. వీటి అన్నింటిలో బుద్ధి శ్రేష్ఠమైనది. ఐదు భూతాలు. అహంకారం - బుద్ధి — అవ్యక్తం, మనస్సుతో కూడి పదకొండు ఇంద్రియములు. ఇంద్రియ విషయములను ఇరువదినాల్గుతత్త్వాలకు అతీతుడై పురుషుడు అనగా జీవుడు ఈ ఇరువదినాల్గింటిచే సాధింపబడిన సుఖదుఃఖాదులను అనుభవిస్తూ ఉంటాడు. ఇట్లు ఇది సంఖ్యారూపకం గావున దీనిని "సాంఖ్యం" అని కపిలుడు వివరించాడు. [సంఖ్యా అనగా జ్ఞానం అని అర్థం]

....ఇంకా ఉంది



శ్రీ మహాగణాధిపతయేనమః　　శ్రీ మాత్రేనమః　　శ్రీ గురుభ్యోనమః

ఆరోగ్యమే ఐశ్వర్యంగా భావించి జీవించే భక్తజనావళికి ఈ ఐశ్వర్యయోగం అమృతకలశం. సద్భక్తుల హృదయాలలో చేరిన మాలిన్యాన్ని తొలగించడానికి, సకల ఆరోగ్యసంపదలు అందరికీ అందజేయడానికి, శ్రీ లలితాసహస్రనామాలనే కుసుమాలను ఐశ్వర్యయోగంగా మలచారు సద్గురువులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారు. లలితా సహస్రనామాలు అందరికీ సుపరిచితమే కానీ, ఏ నామాన్ని పారాయణం చేస్తే, తమ జీవనగమనాన్ని మార్చుకోవచ్చో తెలియజేసేదే ఐశ్వర్యయోగం. సమస్త జనులకు ఇది దివ్య ఔషధము

## 353. భక్తిమత్కల్పలతిక (ఓం ఐం హ్రీం శ్రీం భక్తిమత్కల్పలతికాయై నమః)



కల్పవృక్షము అనబడే ఒక వృక్షము ఉన్నది. అది స్వర్గలోకంలో నందనవనంలో ఉంటుంది. దానినే కల్పలత లేక కల్పలతిక అని స్త్రీ లింగంలో పిలుస్తుంటారు. కల్ప వృక్షము దగ్గఱికి వెళ్ళి ఎవరు ఏది అడిగితే అది ఇచ్చేస్తుంది. అమ్మవారు కూడా భక్తుల కోరికలను తత్ క్షణం తీర్చే కల్పలతిక వంటిది. భక్తి కలిగి, చిత్తశుద్ధి కలిగి, అమ్మని అర్థించినవారు, అర్చించినవారు, అమ్మవారి నామస్మరణ చేసినవారు కోరిన కోరికలను తీర్చుకొంటారు. భక్తుల కోరికలను తీర్చడంలో అమ్మవారు కల్పవృక్షము వంటిది అని అర్థం. అమ్మవారి ఎనిమిది అక్షరాల నామము అష్టైశ్వర్యములు ప్రసాదిస్తుంది. దీనిని అమ్మవారి యొక్క అష్టాక్షరమంత్రంగా కూడా మంత్రశాస్త్రాలు చెపుతున్నాయి.

### మంత్ర ప్రయోగం — ఫలితం


ఈ మంత్రాన్ని తొంభై రోజుల పాటు ప్రతి దినం ఉదయం, సాయంత్రం 108 సార్లు చదువుతూ, పారిజాత పుష్పాలతో లేక బిల్వ దళాలతో అమ్మవారికి అర్చన చేసి, తీపి నైవేద్యం పెట్టి, ఆ ప్రసాదం తింటే(తీపి అంటే కేవలం వండిన పదార్థాలే కాకుండ పటిక బెల్లం లాంటివి కూడా పెట్టవచ్చు) ప్రసాదంగా తీసుకున్నటువంటి వాళ్ళకి క్లిష్టమైనటువంటి పనులు కూడా నెరవేరతాయి. అంత తేలికగా అవ్వదు అనుకొన్న పని కూడా అవుతుంది. అమ్మ అనుగ్రహంతో మంచి మంచి ఫలాలు లభిస్తాయి. కోరికలు తీరుతాయి.

... మరొక నామార్థ వివరణ వచ్చే సంచికలో

# ఋష్యశృంగ మహర్షి

హిందూ ధర్మంలో అనేక మంది మహర్షులు తమ తపశ్శక్తితో లోకాలను ఉద్ధరించారు. వారిలో ఋష్యశృంగ మహర్షి చాలా విశేషమైన స్థానాన్ని కలిగి ఉన్నారు. రామాయణంలోని బాలకాండంలో ఆయన గురించి వివరంగా చెప్పబడింది. ఆయన జీవితం అత్యంత సరళంగా మొదలై, ధర్మమార్గంలో సాగి, చివరకు శ్రీరాముని అవతారానికి కారణభూతమైంది. ఇంత గొప్ప పాత్రను పోషించిన ఈ మహర్షి చరిత్ర ప్రతి భక్తుడూ తెలుసుకోవలసిన విషయం.కశ్యప ప్రజాపతి కుమారుడైన విభాండక మహర్షి అనే తపస్వి అడవిలో ఏకాంతంగా తపస్సు చేస్తూ ఉండేవారు. ఒకసారి సంధ్యావందనం చేసే సమయంలో ఆకాశమార్గాన పోతున్న అప్సర ఊర్వశిని చూసి, ఆయన మనసు చలించింది. ఆ సమయంలో ఆయన వీర్యం సరోవరంలో పడింది. ఆ నీటిని ఒక జింక త్రాగింది. దాని ఫలితంగా ఒక బాలుడు జన్మించాడు —— అతనికి తలమీద జింక కొమ్ము వంటి చిహ్నం ఉండటం వలన అతనికి "ఋష్యశృంగుడు" అని పేరు పెట్టారు. ఋష్య అంటే జింక, శృంగ అంటే కొమ్ము అని అర్థం.విభాండక మహర్షి తన కుమారుని పట్ల అమితమైన ప్రేమ కలిగి ఉన్నాడు. బయటి ప్రపంచం, స్త్రీలు, రాజభోగాలు తన కొడుకును చెడుదారి పట్టిస్తాయని భయపడి, అతనిని అడవిలోనే పెంచారు. ఋష్యశృంగుడికి స్త్రీలెవరో తెలియదు, లోకం ఏమిటో తెలియదు —— కేవలం వేదాలు, తపస్సు, ప్రకృతి మాత్రమే తెలుసు. ఈ నిర్మలమైన జీవనవిధానం వలన ఆయనకు అద్భుతమైన తపశ్శక్తి సిద్ధించింది.అతడు అడుగు పెట్టిన చోట వర్షాలు కురిసేవి, కరువు తీరేది, ధర్మం వర్ధిల్లేది —— అంతటి పవిత్రత ఆయనలో ఉండేది.అంగదేశాన్ని పరిపాలించే రోమపాదుడు అనే రాజు కాలంలో ఆ రాజ్యంలో తీవ్రమైన కరువు వచ్చింది. వర్షాలు పడలేదు, పంటలు పండలేదు, ప్రజలు అల్లాడారు. పండితులు దానికి నివారణగా—— "ఋష్యశృంగ మహర్షి మీ రాజ్యానికి వస్తే, వర్షాలు పడతాయి" అని రాజుకు చెప్పారు. రోమపాదుడు ఋష్యశృంగ మహర్షిని రాజ్యానికి తీసుకొచ్చే పని చేసాడు. మహర్షి అంగదేశంలో అడుగు పెట్టిన వెంటనే వర్షాలు కురిసాయి, కరువు తీరింది. సంతోషించిన రాజు తన పుత్రిక శాంతాదేవిని ఋష్యశృంగ మహర్షికి యిచ్చి వివాహం చేసాడు.

.ఇంకాఉంది



# కాశీ కథలు

## దివోదాసుని వృత్తాంతం

శివుడు ఢుంఢి గణపతిని స్తోత్రము చేసెను . ఆ స్తోత్రమును మనుషులు చేస్తే కలుగు శుభములను వివరించెను. ఆ తర్వాత కాశీ యందు 56 రూపములతో ఏడు ఆవరణలలో కొలువుదీరిన వినాయకుడిని ,ఆయన రూపములను దర్శించడం వల్ల కలుగు ఫలితములను వివరించెను

| ఆవరణ | గణపతి నామము | దర్శనము వలన కలుగు ఫలితం |
|---|---|---|
| ఆరవ | మణికర్ణ వినాయకుడు | విఘ్నములు హరించును |
| ఆరవ | ఆశావినాయకుడు | ఆశలను పూరించును |
| ఆరవ | సృష్టి వినాయకుడు | సృష్టిని హరించును |
| ఆరవ | యక్ష వినాయకుడు | విఘ్నములు హరించును |
| ఆరవ | గజకర్ణ వినాయకుడు | క్షేమకారి |
| ఆరవ | చిత్రఘంట వినాయకుడు | కాశీ పాలకుడు |
| ఆరవ | స్థూలజంఘ వినాయకుడు | పాపములను తొలగించును |
| ఆరవ | మంగళ వినాయకుడు | కాశీని పాలకుడు |



కాశీ లో ఆరవ ఆవరణ నుండి భక్తులకు సర్వసిద్ధులను అనుగ్రహించి శుభములను కలుగజేస్తూ భక్తులను కాశీలో అనుగ్రహిస్తూ ఉన్నారు గణపతి. గణపతి స్వామి దుష్టులను, అభక్తులను దుర్మార్గులను కాశీ నుండి బయటకు పంపివేయును

.ఇంకాఉంది

# స్తోత్రమాలిక

## శ్రీ విష్ణు పంజర స్తోత్రమ్ (శ్రీ గరుడ పురాణం)

ప్రవక్ష్యామ్యధునా హ్యేతద్ వైష్ణవం పంజరం శుభమ్ |

నమో నమస్తే గోవింద చక్రం గృహ్యా సుదర్శనమ్ |1|

ప్రాచ్యాం రక్షస్వ మాం విష్ణో! త్వామహం శరణం గతః |

గదాం కౌమోదకీం గృహ్యా పద్మనాభ! నమోస్తుతే |౨|

యామ్యాం రక్షస్వ మాం విష్ణో! త్వామహం శరణంగతః |

హలమాదాయ సౌనందం నమస్తే పురుషోత్తమ |3|

ప్రతీచ్యాం రక్షమాం విష్ణో త్వామహం శరణం గతః |

ముసలం శాంతనం గృహ్యా పుండరీకాక్ష రక్షమామ్ |4|

ఉత్తరస్యాం జగన్నాథ భవంతం శరణం గతః |

ఖడ్గమాదాయ చర్మాథ అస్త్రశస్త్రాదికం హరే |5|

నమస్తే రక్ష రక్షోఘ్న! ఐశాన్యాం శరణం గతః |

పాంచజన్యం మహాశంఖం అనుఘోష్యంచ పంకజమ్ |6|

ప్రగృహ్యా రక్షమాం విష్ణో! ఆగ్నేయ్యాం యజ్ఞసూకర |

చంద్రసూర్యం సమాగృహ్యా ఖడ్గం చాంద్రమసం తథా |7|

నైరృత్యాం మాం చ రక్షస్వ దివ్యమూర్తే నృకేసరిన్ |

వైజయంతీం సంప్రగృహ్యా శ్రీవత్సం కంఠభూషణమ్ |8|

వాయవ్యాం రక్ష మాం దేవ! హయగ్రీవ! నమోస్తుతే |

వైనతేయం సమారుహ్యా త్వంతరిక్షే జనార్దన |౯|

మాం రక్షస్వాజిత సదా, నమస్తేస్త్వపరాజిత |

విశాలాక్షం సమారుహ్యా రక్షమాం త్వం రసాతలే |10|

అపూపార నమస్తుభ్యం, మహామీన నమోస్తుతే |

కరశీర్షాద్యంగుళీషు సత్య త్వం బాహుపంజరమ్ |11|

కృత్వా రక్షస్వ మాం విష్ణో నమస్తే పురుషోత్తమ |

ఏతదుక్తం శంకరాయ వైష్ణవం పంజరం మహత్ |1౨|

పురా రక్షార్థమీశాన్యాః కాత్యాయన్యా వృషధ్వజ |

నాశయామాస సా యేన చామరం మహిషాసురమ్ |13|

దానవం రక్తబీజం చ అన్యాంశ్చ సురకంటకాన్ |

ఏతత్ జపన్నరో భక్త్యా శత్రూన్ విజయతే సదా |14|

